




మట్టిలో కలవాల్సిందేనా?

ఇవన్నీ ప్రభుత్వ వాహనాలు.. వివిధ అభివృద్ధి పనుల కోసం కొన్ని, అధికారుల క్షేత్రస్థాయి పర్యటనకు కొనుగోలు చేసినవి మరికొన్ని ఉన్నాయి. ఎన్నో ఏళ్లక్రితం చెడిపోగా, వాటిని ఇలా హనుమకొండ జిల్లా పరిషత్ భవనం వెనుక ఉన్న మైదానంలో పడేశారు. కనీసం వాటిని తుక్కుకింద విక్రయించినా కొంత ఆదాయం వచ్చేది. కానీ, అవి ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ తుప్పుపట్టి మట్టిలో కలిసిపోతున్నాయి. - సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, హన్మకొండ

క్లుప్తంగా

నిరుద్యోగ యువతులకు ఉచిత శిక్షణ

హసన్‌పర్తి: సంస్కృతి విహార్‌లోని స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతులకు బ్యూటీ పార్లర్, కుట్టు మిషన్, మగ్గం వర్క్‌లో నెల రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ రవి తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ జిల్లాల్లోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతులు దరఖాస్తులు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. 18ఏళ్ల నుంచి 45ఏళ్ల వయస్సు గల తెలుపు రేషన్ కార్డులు ఉన్న వారు మార్చి 3వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 98493 07873 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

ద్రవిడియన్ పొలిటికల్ సైన్స్ అసోసియేషన్ ఆవిర్భావం



కేయూ క్యాంపస్: ద్రవిడియన్ పొలిటికల్ సైన్స్ అసోసియేషన్‌ను కాకతీయ యూనివర్సిటీలో సోమవారం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా డాక్టర్ వాడపెల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ కొమురయ్య, జాయింట్ సెక్రటరీగా గుడేటి నరేష్‌కుమార్, కోశాధికారిగా క్లైపల్లి ప్రశాంత్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా డాక్టర్ సంకినేని వెంకట్, శ్రావణ్‌కుమార్, గుండు సురేష్, లీలావతి బిట్టాని ఎన్నికయ్యారు.

ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం వరంగల్ -2 డిపో కమిటీ ఎన్నిక


కుమారస్వామి, అధ్యక్షుడు


భిక్షపతి, కార్యదర్శి

హన్మకొండ: ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ -2 డిపో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భాషబోయిన కుమారస్వామి, సెక్రటరీగా వైనాల భిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా రావుల రమ, సందుల రాధిక, ఉపాధ్యక్షులుగా ఆర్.సారంగపాణి, గొల్ల స్వామి, జాయింట్ సెక్రటరీలుగా కె.వేణుగోపాల్, గోలి వేణుగోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు గుర్రపు వరలక్ష్మి, గ్యారేజీ సెక్రటరీగా ఆర్ఎస్ రావు ఎన్నికైనట్లు సంఘం వరంగల్ రీజియన్ అధ్యక్షుడు గొలనుకొండ వేణు, మాదారపు సాంబయ్య తెలిపారు.

శివరాత్రి ఆధ్యాత్మిక సమ్మేళనానికి కేటీఆర్‌కు ఆహ్వానం




హన్మకొండ/హన్మకొండ కల్చరల్: శివరాత్రిని పురస్కరించుకుని ఈనెల 26న హనుమకొండలో నిర్వహించనున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక సమ్మేళనానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును ఆహ్వానించారు. ఈమేరకు హైదరాబాద్‌లో కేటీఆర్‌ను ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి సోమవారం కలిసి ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించారు.

సభ్యత్వాల నమోదులో వరంగల్ ముందంజ



వరంగల్: మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో లక్ష సభ్యత్వాలు నమోదు చేయడంలో వరంగల్ జిల్లాను ముందంజలో నిలిపిన పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మను హైదరాబాద్‌లో ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబ సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా పార్వతమ్మ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు సలహాలు, సూచనలతో వరంగల్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపినట్లు ఆమె తెలిపారు.

టిబెటియన్ సమస్యలపై బైక్ ర్యాలీ



నయీంనగర్: టిబెటియన్ సమస్యలు పరిష్కరించాలని నేపాలి టిబెటిన్ యువజన కాంగ్రెస్ చేపట్టిన 35రోజుల బైక్ ర్యాలీ తెలంగాణకు చేరుకుంది. సోమవారం హనుమకొండకు చేరుకున్న బైక్ ర్యాలీకి ఏఐసీసీ సభ్యుడు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ తరపున మద్దతు తెలుపుతూ స్వాగతం పలికారు. టిబెటిన్ సంస్కృతీ సంప్రదాయాలు, పిల్లలకు విద్యా సౌకర్యాలు, వారి దేవాలయాలు ఇక్కడ ఉండాలని నేపాలి టిబెటన్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 35 రోజుల బైక్ ర్యాలీ చేస్తున్నారని తెలిపారు.

వరంగల్: కాశిబుగ్గ కాశీ విశ్వేశ్వరాలయంలో..



రామన్నపేట: శివపార్వతుల కల్యాణం..



వైభవంగా శివపార్వతుల కల్యాణం

వరంగల్: వరంగల్ కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయంలో ఈనెల 22నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న మహా శివరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని సోమవారం శివ కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కల్యాణం, గోమాత పూజల్లో సుమారు 600జంటలు పాల్గొని ఆది దంపతులకు పూజలు చేశాయి. అర్చకులు రవీంద్రనాథ్ శర్మ, రజనీకుమార్, సందీప్, కల్యాణ్‌తో పాటు ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు డాక్టర్ గోనె జగదీశ్వర్, వడిచెర్ల సదానందం, గుండేటి కృష్ణమూర్తి, శ్రీరాముల పెద్దన్న, కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, బయ్యస్వామి, దూపం సంపత్, సముద్రాల పరమేశ్వర్, డాక్టర్ మామిడి ఈశ్వరయ్య, బండారి భాస్కర్, మండల శ్రీరాములు, పాశికంటి రమేష్, ఓంకారేశ్వర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

పాపయ్యపేటలో..

రామన్నపేట: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా నగరంలోని 29వ డివిజన్ పాపయ్యపేటలోని మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం శివపార్వుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించినట్లు ఆలయ పూజారి కక్కిరేణి కృష్ణమూర్తి తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీరాములు సురేష్, గుండు కల్యాణ్, గుండు కిరణ్, మాడిశెట్టి రాజు, వాసంతి రజిత, రమేష్, రాచర్ల సమ్మయ్య, ఆలయ సిబ్బంది నవీన్, ప్రశాంత్ పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ఆలయాల ముస్తాబు


హసన్‌పర్తి: ముస్తాబైన ఆలయం


కాజీపేట: వేడుకలకు సిద్ధమైన శివాలయం


ఖిలా వరంగల్: ఏర్పాట్లను పరిశీలిస్తున్న ధర్మకర్తలు

హసన్‌పర్తి: 55వ డివిజన్ భీమారం శ్యామల చెరువు కట్టపై ఉన్న భీమాశంకర ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు కార్పొరేటర్ జక్కుల రజిత తెలిపారు. భీమారంలో సోమవారం ఆమె మాట్లాడుతూ బుధవారం రాత్రి శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించనున్నట్లు వివరించారు. కాకతీయ రాజుల కాలంలో నిర్మించిన అతి ప్రాచీన స్వయంభూ దేవాలయంగా పేర్కొన్నారు. శివలింగం ముందుభాగంలో వినాయకుడు, వెనుక భాగంలో యోగానిద్రలో నందీశ్వరుడి ప్రతిమలు ఉన్నాయని అన్నారు.

కాజీపేటలో..

కాజీపేట: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కాజీపేట పట్టణంలోని శివాలయాలు అందంగా ముస్తాబయ్యాయి. చౌరస్తాలోని భ్రమరాంబిక మల్లికార్జున స్వామి, శ్వేతార్క గణపతి ఆలయంలోని సంతాన లింగేశ్వర స్వామి, సోమిడిలోని శివాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈనెల 26వ తేదీన తెల్లవారుజాము నుంచే ఉత్సవ శోభ ప్రారంభం కానుంది. 27న శివ, పార్వతుల కల్యాణ వేడుకలు జరగనున్నాయి. ఈమేరకు ఏర్పాట్లలో నిర్వాహకులు నిమగ్నమయ్యారు.

శంభునిగుడిలో..

ఖిలా వరంగల్: చారిత్రక ప్రసిద్ధి చెందిన మధ్యకోటలో స్వయంభూ శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో ఈనెల 26న జరగనున్న మహాశివరాత్రికి ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మకర్తలు ఆలయానికి రంగులు, గోపురానికి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయగా.. స్థానిక మాజీ కార్పొరేటర్ బైరబోయిన దామోదర్‌యాదవ్ పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ధర్మకర్త శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అడ్మిషన్ల అధిక ఫీజులను నియంత్రించాలి


జ్ఞానేశ్వర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

విద్యారణ్యపురి/కాశిబుగ్గ సెంటర్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తుగా అడ్మిషన్లు తీసుకుంటున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్య తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు కోరారు. ఈమేరకు హనుమకొండ, వరంగల్ జిల్లాల డీఈఓ కార్యాలయాల ఎదుట సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింహారావు మాట్లాడుతూ జిల్లాల్లోని కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యాపార దృక్పథంతో ముందుస్తుగా అడ్మిషన్లు ఇస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వరంగల్ డీఈఓ జ్ఞానేశ్వర్, హనుమకొండ డీఈఓ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఆలువాల నరేష్, కావ్య, వినయ్, అజహారుద్దీన్, గణేష్, రాహుల్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు కేటాయించాలి


సమావేశంలో మాట్లాడుతున్న మహేష్

కేయూ క్యాంపస్: రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 20శాతం నిధులు కేటాయించాలని ప్రగతిశీల ప్రజాస్వామిక విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర కమిటీ సభ్యుడు మర్రి మహేష్ డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇప్పటివరకూ విద్యాశాఖ మంత్రిని నియమించలేదని ఎద్దేవాచేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని సూచించారు. సమావేశంలో నాయకులు ఉడత గణేష్, రతీష్, అశోక్, విష్ణు, రవి, మాధవ్, సంతోష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు అధ్యాపకులుగా అవకాశం కల్పించాలి


రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాధ్యులు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని వివిధ విభాగాల్లో యూనివర్సిటీ కళాశాలల్లో ఫుల్ వర్క్ లోడుతో పార్ట్‌టైం అధ్యాపకులుగా పనిచేస్తున్న వారిని కాంట్రాక్టు అధ్యాపకులుగా అవకాశం కల్పించాలని కేయూ పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు రాంబాబు, బాధ్యులు కోరారు. ఈమేరకు కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రంకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా పార్ట్‌టైం అధ్యాపకులుగా ఎలాంటి పదోన్నతి లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. రెగ్యులర్ కోర్సుల్లో పనిచేస్తున్న 79మంది, ఎస్ఎఫ్‌సీ కోర్సుల్లో పనిచేస్తున్న 57మందిని కాంట్రాక్టు అధ్యాపకులుగా నియమించాలని కోరారు. కేయూ పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి నరేంద్రనాయక్, బాధ్యులు తిరుణహరి శేషు, దేవోజీనాయక్, సంజీవ, లక్ష్మీనారాయణ, శ్రీధర్, సామి, చరణ్, ఎడ్ల ప్రభాకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సాంకేతిక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కాతీయ యూనివర్సిటీ టెక్నికల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ పుల్లా శ్రీనివాస్, బాధ్యులు కోరారు. ఈమేరకు కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రంను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కేయూ టెక్నికల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ బాధ్యులు వాలె నందయ్య, నలుబోల రాము, ప్రేమ్‌సాగర్, జహీర్, రణధీర్, శోభన్ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్‌లో కంప్యూటర్ కేంద్రం ప్రారంభం


కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జస్టిస్ నిర్మలాగీతాంబ

వరంగల్ లీగల్: వరంగల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ కేంద్రాన్ని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నిర్మలాగీతాంబ సోమవారం ప్రారంభించారు. ఐసీఐసీఐ బ్యాంకు ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ బాధ్యులకు కంప్యూటర్లు అందజేశారు. ఈమేరకు హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమేష్‌బాబు కంప్యూటర్లను ఆన్‌చేసి ప్రారంభించారు. వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తీగల జీవన్‌గౌడ్, ముదాసీర్ అహ్మద్, హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాతంగి రమేష్, కార్యదర్శి లడే రమేష్, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సుదర్శన్, సెక్రటరీలు హరిహర కుమార్, గోపిక రాణి, మురళీకుమార్, వెంకటరమణ, కోశాధికారి శంకరాచారి, న్యాయవాదులు పాల్గొన్నారు.

బాలలతో పనిచేయిస్తే కఠిన చర్యలు


సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ రమేష్

మామునూరు: బాలలతో పని చేయించడం చట్టరీత్యా నేరమని, బడీడు పిల్లలను బడికి పంపించాలని మామునూరు ఇన్‌స్పెక్టర్ రమేష్ సూచించారు. మామునూరు ఎస్సైలు శ్రీకాంత్, కృష్ణవేణి ఆధ్వర్యంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ), యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, కమిషనర్ ఆఫ్ లేబర్ డిపార్ట్‌మెంట్ సౌజన్యంతో వరంగల్ నక్కలపెల్లి ఇటుక బట్టీల వద్ద బట్టీల యజమానులు, కార్మికులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుంచి పనికోసం వచ్చే కుటుంబాల పిల్లలను బడికి పంపించాలని, బడికి పంపించకుండా పని చేయిస్తే బట్టీ యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

డే కేర్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి



హన్మకొండ: హనుమకొండలోని జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు సభ్యురాలు డాక్టర్ కరుకాల అనితారెడ్డి కోరారు. ఈమేరకు వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను ఆమె సోమవారం సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ చికిత్స తీరు, వయోవృద్ధుల ఆటవిడుపు కోసం ఏర్పాటు చేసిన ఆట వస్తువులు, లైబ్రరీ, ఆవరణలో నాటిన మొక్కలను పరిశీలించారు. సుబేదారిలోని రెడ్‌క్రాస్ సొసైటీలో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వయోవృద్ధులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రమౌళి, సెక్రటరీ దేవాచారి, సరళ, డాక్టర్ ఉమ, వాణి, తదితరులు పాల్గొన్నారు.

చికెన్ వంటకాలు, గుడ్ల పంపిణీ



ఖిలా వరంగల్: 70 డిగ్రీల ఉష్ణోగ్రతలో చికెన్‌ను ఉడికిస్తే బర్డ్ ఫ్లూ వ్యాధి దరిచేరదని పౌల్ట్రీ ట్రేడర్స్ కోఆర్డినేషన్, నెక్ మేనేజర్ వెంకటేష్ అన్నారు. వరంగల్ 39వ డివిజన్ జన్మభూమి జంక్షన్‌లో పౌల్ట్రీ ట్రేడర్స్ కో ఆర్డినేషన్, నెక్ ఆధ్వర్యంలో బర్డ్ ఫ్లూపై సోమవారం రాత్రి చికెన్ మేళా నిర్వహించారు. ఈసందర్భంగా అవగాహన కల్పించారు. చికెన్‌తో తయారు చేసిన వంటకాలు, గుడ్లను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీబీసీఏ అధికారి రాంచంద్రారెడ్డి, పౌల్ట్రీ అధికారులు కె.రాజు, రమేష్, పౌల్ట్రీ రైతులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు

- మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్


మాట్లాడుతున్న బూర నర్సయ్యగౌడ్

వరంగల్ చౌరస్తా: వికసిత్ భారత్ లక్ష్యంగా పార్లమెంట్‌లో బడ్జెట్ కేటాయింపులు ప్రవేశపెట్టినట్లు మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ తెలిపారు. వరంగల్ చౌరస్తాలో వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం బీజేపీ సమీక్ష సమావేశం జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, బడ్జెట్ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా నర్సయ్య గౌడ్ మాట్లాడుతున్న రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు చేసిందని వివరించారు. దేశ స్థితిగతిని మార్చే విధంగా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతి రెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్ ప్రభాకర్, అడ్వకేట్ రమేష్, వ్యాపారస్తులు, మేధావులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి


ధర్నా చేస్తున్న కార్మికులు, నాయకులు

ఎంజీఎం: కాకతీయ మెడికల్ కళాశాల పరిధిలోని ఉమెన్స్, మెన్స్ హాస్టళ్లలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కళాశాలలోని పరిపాలన భవనం ఎదుట తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ కేఎంసీ హాస్టల్స్ వర్కర్స్ విభాగం ఆధ్వర్యంలో కార్మికులు విధులు బహిష్కరించి సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఆరు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. విధుల కొనసాగింపునకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయకపోవడంతో పాటు తాము చేసిన విధులకు కూడా ఇప్పటి వేతనాలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని, తమ విధుల కొనసాగింపుతో పాటు పెండింగ్ వేతనాలను చెల్లించాలని కోరారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి


అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు

హన్మకొండ అర్బన్: జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ న్యూస్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్ ఎదుట సోమవారం నిరసన తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని, ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అమలు చేయాలని, కొత్త అక్రిడేషన్లు జారీ చేయాలని, జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని, మహిళా జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టీవీ రాజు, గోపాల్, కార్యవర్గ సభ్యులు ఐలయ్య, డెస్క్ జర్నలిస్టుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు నర్సయ్య, అశోక్, రఘుపతి, కార్యవర్గ సభ్యులు రాజేష్, రమేష్, సుమన్, అంకేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

బీసీ రిజర్వేషన్ల అమలు తీర్మానంపై హర్షం



హన్మకొండ చౌరస్తా: కులగణన చేపట్టి అసెంబ్లీలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు తీర్మానం చేయడం అభినందనీయమని వడ్డెర సంఘం వ్యవస్థాపకుడు పల్లపు సమ్మయ్య అన్నారు. ఈమేరకు హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లో సోమవారం జరిగిన బీసీ సంఘాల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నూతనకంటి ఆనందం, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు బొంత ఐలయ్య, తాటికొండ ప్రశాంత్, ఉమామహేశ్వర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నేడు మార్కెట్‌ను సందర్శించనున్న ఎర్రబెల్లి

వరంగల్: ఏనుమాముల వరంగల్ వ్యవసాయ మార్కెట్‌ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు మంగళవారం సందర్శించనున్నట్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం, నాయకుడు కేతిరి రాజశేఖర్ వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. మార్కెట్‌లోని మిర్చి యార్డులను దయాకర్‌రావు సందర్శించి రైతుల సమస్యలు తెలుసుకోనున్నట్లు పేర్కొన్నారు.

'అకుట్' ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో అధ్యాపకుల సంఘం (అకుట్) ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని అకుట్ మాజీ జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి కోరారు. పరిపాలన పదవుల్లో ఉన్నవారు ఎన్నికల్లో పోటీచేయడం అనైతికమని, అలాంటి వారి నామినేషన్లను తిరస్కరించాలని లేదా వారిని అనర్హులుగా ప్రకటించాలని అన్నారు. ఈమేరకు కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రంకు వినతిపత్రం అందజేశారు.

చికిత్స పొందుతున్న వృద్ధురాలి మృతి

ఖిలా వరంగల్: ప్రమాదవశాత్తు దేవుడి గదిలో వెలిగించిన దీపం చీర కొంగుకు అంటుకొని తీవ్ర గాయలతో ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 78 ఏళ్ల వృద్ధురాలు సోమవారం మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం వరంగల్ రంగశాయిపేట ప్రాంతానికి చెందిన పరికిపండ్ల వరలక్ష్మి ఈనెల 17న ఇంట్లో దీపం వెలిగిస్తున్న క్రమంలో చీరకొంగు అంటుకున్న మంటలు ఒక్కసారిగా చెలరేగడంతో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు 108 వాహనంలో ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. మృతురాలి కుమారుడు సంతోష్‌కుమార్ ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి..

వరంగల్: వరంగల్ జేపీఎన్ రోడ్డులోని కిశోర్ సౌండ్ సెంటర్ ముందు 21వ తేదీన ఓ వ్యక్తి (37) అపస్మారక స్థితిలో ఉండగా ఆ షాపు యాజమాని 108కు ఫోన్ చేసి చెప్పడంతో సదరు వ్యక్తిని ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ 23వ తేదీన మృతి చెందినట్లు ఇంతేజార్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ షుకుర్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 87126 85007, 87126 85118 నంబర్లలో సంప్రదించాలని సీఐ కోరారు.

కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ



హన్మకొండ అర్బన్: ఇటీవల జరిగిన ఓ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నగరంలోని వడ్డేపల్లి ప్రాంతానికి చెందిన ఫిషర్‌మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ మండల సమ్మయ్యను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ కార్పొరేటర్ నాగరాజు, నాయకులు ప్రవీణ్, సుధాకర్, పున్నం చందర్, సతీష్, రవీందర్, విజయ్, శ్రీనివాస్‌గౌడ్, మేరి, సారయ్య పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనులు ప్రారంభం

ఖిలా వరంగల్: మధ్యకోట భద్రాజుల వీధిలో డ్రెయినేజీ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ బైరబోయిన ఉమ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాసుల ప్రతాప్, రాజు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

ఖిలా వరంగల్: వరంగల్ 34వ డివిజన్ శివనగర్‌లో సీసీ రోడ్డు పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈమేరకు అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి పరిశీలించారు. కార్యక్రమంలో స్థానికులు అంజయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.